క్లుప్తంగా

ఘనంగా చండీ హోమం



వీరేశ్వరస్వామి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

ఐ.పోలవరం: ప్రముఖ పుణ్యక్షేత్రం మురమళ్ల శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి తిథిని పురస్కరించుకొని మంగళ వారం చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకస్వామి పేటేటి శ్యామలకుమార్ ఆధ్వ ర్యంలో గణపతి పూజ, మండపారాధన, చండీ పారాయణ, చండీ హోమం, పూర్ణాహుతి జరి పారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ



పాఠశాలకు ఇన్వర్టర్ అందజేస్తున్న అయ్యప్ప, శ్రీధర్‌లు

ముమ్మిడివరం: మండలంలోని తానేల్లంక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలకు ఉభయ గోదావరి జిల్లాల వైఎ స్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి గణేష్ రెండు బ్యాటరీల ఇన్వర్టర్ అందజేశారు. ఏప్రిల్ నెలలో గురుకుల పాఠశా లను సందర్శించిన గణేష్ విద్యుత్ లేని సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బంది లను గమనించారు. దీంతో మంగళవారం అమలాపురానికి చెందిన ఏలూరి అయ్యప్ప, అక్కల శ్రీధర్‌ల ద్వారా పాఠశాలకు అందజే శారు. గణేష్‌ను పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వడ్డి శ్యామ్‌ప్రసాద్, మాజీ చైర్మన్ వడ్డి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ టి.గంగాభవాని తదితరులు అభినందించారు.

4న తాళ్లరేవు మండల పరిషత్ సమావేశం

తాళ్లరేవు: తాళ్లరేవు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 4వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.అనుపమ మంగళవారం ఓ ప్రక టనలో తెలిపారు. సమావేశంలో ఎంపీపీ రాయుడు సునీత అధ్యక్షతన జరుగుతుంద న్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

ముత్యాలమ్మకు క్షీరాభిషేకం



ముత్యాలమ్మను దర్శించుకున్న భక్తులు

తాళ్లరేవు: మండల పరిధిలోని పి.మల్లవరం గ్రామదేవత ముత్యాలమ్మకు మంగళవారం క్షీరాభిషేకం వైభవంగా నిర్వహించారు. అధిక శ్రావణ మాసం పవిత్ర పౌర్ణమి పర్వదినం సం దర్భంగా ఆలయ అర్చకులు ఖండవల్లి రంగా చార్యులు నేతృత్వంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు తర లివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనం తరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో విళ్ల వీర, ఉంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి చిట్టిబాబు, శుభ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు బిర్యానీ ప్యాకెట్లు



బాధితులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ శివన్నారాయణ

తాళ్లరేవు: వరద బాధితులకు ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మం గళవారం మండలంలోని కొత్తలంక గ్రామంలో సుమారు 600 మందికి ఇంటింటికీ వెళ్లి చికెన్ బిర్యానీ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో మానవత్వంతో అందరూ ముందు కొచ్చి బాధితులను ఆదుకోవాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో పిల్లంక ఉపసర్పంచ్ కాగిత రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు కూరాటి శ్రీకృష్ణ, వలంటీర్ అయితాబత్తుల గోపాలకృష్ణ, కుడిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నిరసన ప్రదర్శన

అమలాపురం టౌన్: స్థానిక కొంకాపల్లిలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృ హం భవనం శిథిలమైన నేపథ్యంలో దాని స్థానంలో కొత్త భవనం నిర్మించాలని డిమాండ్ చూస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళ వారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. వసతి గృహ విద్యార్థులతో కలిసి పీడీఎస్‌యూ నాయ కులు వసతి గృహం ముందు నిరసన చేపట్టారు. నిరసనలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేవు తిరుపతిరావు, అమలాపురం డివిజన్ అధ్యక్షుడు సాపే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు పంట రుణాలు

- సహకార బ్యాంకుల సహకారంతో రుణం
- మండలానికి రెండేసి గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు

అల్లవరం: రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా కౌలు రైతుల సంక్షేమానికి విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. భూమినే నమ్ముకుని వ్యవ సాయం చేస్తున్న కౌలు రైతులకు వ్యక్తిగతంగా పం ట రుణాలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. కౌలు రైతులు దళారులు, వడ్డీ వ్యాపారులను నమ్ముకుని అప్పులు పాలు కాకుండా సహకార బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలిస్తున్నారు. ఎకరానికి రూ.35 వేల రుణాన్ని 11 నెలల కాలానికి గాను మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై కౌలు రైతులు సంతోషం వెలిబుచ్చుతున్నారు.

కౌలు రైతులకు వ్యక్తిగత పంట రుణాలు ఇచ్చేందుకు పైలట్ ప్రాజెక్టుగా ప్రతి మండలంలో రెండేసి గ్రామాలను ఎంపిక చేశారు. అమలాపురం, ముమ్మిడివరం, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం మండలాల్లో 9,930 మంది కౌలు రైతులకు కౌలు సాగు హక్కుపత్రా లను రెవెన్యూ శాఖ మంజూరు చేసింది. కౌలు సాగు హక్కు పత్రాలతో రైతు భరోసా పథకానికి అర్హత సాధించడమే కాకుండా, వ్యవసాయ పంట రుణాలు, ఈ–పంట నమోదు అమలుచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్‌ఓ, వ్యవసాయ సహాయకులు పరిశీలించి కౌలు రైతులకు కౌలు సాగు హక్కు పత్రాలను మంజూరు చేశారు. మంజూరైన కౌలు హక్కు పత్రాలతో మండల కేంద్రంలోని సహకార బ్యాంకుల్లో పంటపై రుణం పొందేందుకు కౌలు రైతులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. కౌలు హక్కు పత్రాలను పరిశీలించిన అనంతరం 11 నెలల కాలానికి ఎకరానికి రూ.35 వేల రుణాన్ని కౌలు రైతులకు మంజూరు చేస్తున్నారు. ఖరీఫ్ ఆరం భంలో తీసుకున్న పంట రుణాన్ని దాళ్వా పంట అనంతరం బ్యాంకుకు వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది.



కౌలు రైతులకు పంట రుణాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండలం	కౌలు హక్కు పత్రాలు	పైలట్ గ్రామాలు	ఇచ్చిన రుణాలు
అల్లవరం	1310	కోడూరుపాడు, బోడసకుర్రు	రూ.23 లక్షలు
అమలాపురం రూరల్	1445	భట్నవిల్లి, నల్లమిల్లి	రూ.45.15 లక్షలు
ఉప్పలగుప్తం	1393	నంగవరం, ఉప్పలగుప్తం	రూ.43 లక్షలు
ఐ.పోలవరం	1225	జి.వేమవరం, టి.కొత్తపల్లి	----
కాట్రేనికోన	2680	గెద్దనపల్లి, దొంతుకుర్రు	రూ.43 లక్షలు
ముమ్మిడివరం	1880	కొత్తలంక, చిన కొత్తలంక	రూ.3.20 లక్షలు

ఇది శుభ పరిణామం



నేను రెండెకరాల భూమిని కౌలుకి తీసుకుని సాగు చేస్తున్నాను. అల్లవరం సహకార బ్యాంకులో దరఖాస్తు చేసుకుంటే రూ.55 వేల పంట రుణం మంజూరు చేశారు. గతంలో కౌలు రైతు లంటే రుణాలిచ్చేవారు కాదు. కౌలు రైతులకు వ్యక్తిగతంగా పంట రుణాలు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది శుభ పరిణామం.

– దొమ్మేటి శ్రీను, కౌలు రైతు, బోడసకుర్రు

ప్రభుత్వ మేలును మరిచిపోలేను



నేను 9 ఎకరాల్లో కౌలు వ్యవ సాయం చేస్తున్నాను. కౌలు రైతులకు వ్యక్తిగత రుణాలి స్తుండడంతో అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన అవసర ముండదు. అంతేకాదు నేను ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రూ. 54 వేలు, రూ.1.35 లక్షలు పంటల బీమా పరి హారం పొందాను. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలు ఎప్పటికీ మరచిపోను.

– ఆకుల వెంకట సత్యనారాయణ, కౌలు రైతు, ఉప్పలగుప్తం

మణిపూర్ ఘటనలపై శాంతియుత ర్యాలీ

ఉప్పలగుప్తం: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలకు నిరసనగా మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గొల్లవిల్లి సెంటర్ నుంచి ఉప్పలగుప్తం తహసీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ కొనసాగించారు. అనం తరం మణిపూర్ ఘటనపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ వైవీవీఎస్ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ వెల్ఫేర్ అధ్యక్షుడు మెండి దైవదాసు, చిక్కం దానియేలు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, పెయ్యిల రాజ్‌కుమార్, యర్రంశెట్టి రామచంద్ర రావు, జొన్నాడ శ్రీదుర్గ, ఇసుకపట్ల జయయణి, ఎంపీటీసీ సభ్యుడు కొంకి ఏడుకొండలు తదిత రులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలపై నిరసన ర్యాలీ

యానాం: మణిపూర్ ఘటనలను నిరసిస్తూ యానాం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక పాత బస్టాండ్ అంబేడ్కర్ సర్కిల్ నుంచి పలు వీధుల మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త దుగ్గదుర్తి అనిత మాట్లాడుతూ మహిళలను పవిత్రంగా పూజించే భారతావనిలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దారుణమ న్నారు. కార్యక్రమంలో గంటా మనోజ్, మేడిశెట్టి లోవరాజు, సత్య సలాది, సుంకర కిరణ్, కిషోర్, మంగాదేవి, మోకా దుర్గ, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- నడిపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వం

అమలాపురం రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర రవా ణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండ లంలోని నడిపూడి గ్రామంలో మంగళవారం ఆయన తన కుమారుడు శ్రీకాంత్‌తో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో నెల కొన్న సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామ న్నారు. కుల, మత, రాజకీయాలేమీ చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని చెప్పారు. భట్నవిల్లి హైటెక్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. భట్నవిల్లి హైటెక్ కాలనీలో రూ.38.50 లక్షల అంచనా వ్యయంతో వాటర్ ట్యాంక్, శెట్టిపేటలో సీసీ రోడ్డు నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. భట్నవిల్లి దుర్గాదేవి గుడి వీధిలో రోడ్డుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రా యిల్, కుడిపూడి సూర్యనారాయణ రావు, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొంతు గోవింద శెట్టి, మాజీ ఏఎంసీ చైర్మన్ బొక్కా ఆదినారాయణ, సర్పంచ్‌లు చెల్లుబోయిన నాని, తిరుకోటి సుజాత తదితరులు పాల్గొన్నారు.



నడిపూడిలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్

ప్రభుత్వపరంగా వైద్య సహాయమందిస్తాం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం రూరల్: పాము కాటుకు గురైన అయి నవిల్లి మండలం వీరవల్లిపాలేనికి చెందిన మేడిశెట్టి నాగ బ్రహ్మజీకి ప్రభుత్వపరంగా వైద్య సహాయం అందిస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలి పారు. స్థానిక కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న బ్రహ్మజీని కలెక్టర్ హిమాన్షుశుక్లా పరామ ర్శించి అతడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో వైద్యులు రాజీవ్ పండు, శరణ్యలను బ్రహ్మజీ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాము కాటుకు గురై వీరవల్లిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాం టీ స్నేక్ ఈనం ఇంజెక్షన్ తీసుకున్న బ్రహ్మజీని మెరుగైన చికిత్స నిమిత్తం స్థానిక కిమ్స్ ఆసుప త్రిలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ వర్తించినా వర్తించ కపోయిన పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందన్నారు. ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నామని, అతడి కుటుంబ సభ్యులు దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు.



బ్రహ్మజీని పరామర్శిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

వరద బాధితులకు బియ్యం పంపిణీ

అల్లవరం: వరద ప్రభావిత ప్రాంతంలోని బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తక్షణ సాయంగా 25 కేజీల బియ్యం, నిత్యావసరాలను పంపిణీ చేస్తు న్నామని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ అన్నారు. స్థానిక ఎం పీపీ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేం ద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మం డలంలోని బోడసకుర్రు మత్స్యకార కాలనీ, అల్ల వరం బుడంపేట, గోపాయిలంకలోని 509 వరద బాధిత కుటుంబాలకు 25 కేజీల చొప్పున ఉచిత బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, ఎంపీటీసీ బస్వాని పద్మ, తహసీల్దార్ సాంబశివప్ర సాద్, ఎంపీడీఓ కృష్ణమోహన్, అడపా శ్రీను, ఓలేటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



బోడసకుర్రులో వరద బాధితులకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

శాంతించిన గోదారమ్మ

- తగ్గుముఖం పట్టిన వరద
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పొన్నాడ, జేసీ నుపూర్ అజయ్‌లు



బోడసకుర్రులో వరద నుంచి తేరుకుంటున్న ఇళ్లు

ముమ్మిడివరం/అల్లవరం: ఉగ్ర గోదావరి శాంతిం చింది. వరద తగ్గుముఖం పట్టింది. ముంపునకు గురైన లంక గ్రామాల్లో వరద నీరు నెమ్మదిగా వెనక్కి మళ్లుతుంది. నాలుగైదు రోజులుగా బాహ్య ప్రపం చంతో సంబంధాలు తెగిపోయి ఇళ్లకే పరిమితమైన ప్రజలంతా బయటకు వస్తున్నారు. ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగి స్తుంది. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అల్పా హారం, భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, జేసీ నుపూర్ అజయ్‌లు పర్యటించి బాధితులకు అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పారు.

గత పది రోజులుగా ముంచెత్తిన గోదావరి వరద లంక గ్రామాలకు తీవ్ర నష్టాలనే మిగిల్చింది. గోదావరి వరద ప్రవాహ వేగానికి పంట భూములు నదీ కోతకు గురయ్యాయి. వరద నీటిలో మునిగి వేలాది ఎకరాలు పంట నీట మునిగాయి. ముమ్మిడి వరం మండలం సలాదివారిపాలెం, శేరిల్లంక గ్రామాల్లో సుమారు పదెకరాల వ్యవసాయ భూమి నదీ ప్రవాహానికి కోతకు గురై గోదావరిలో కలిసి పోయిందని అధికారులు తాత్కాలిక అంచనాలు వేస్తున్నారు. లంకాఫ్ ఠానేల్లంక, గురజాపులంక, కమిని, సలాదివారిపాలెం, లంకాఫ్ గేదిల్లంక, చిం తపల్లిలంక, చింతావానిరేవు గ్రామాల్లో సుమారు 1,740 ఇళ్లు నీట మునిగాయని అధికారులు అం చనా వేశారు. ఆయా గ్రామాల్లో కూరగాయలు, బొ ప్పాయి, అరటి వంటి పంటలు తీవ్రంగా దెబ్బతి న్నాయి. అల్లవరం మండలం బోడసకుర్రు వద్ద వైన తేయ నది మంగళవారం నాటికి తగ్గుముఖం పట్టిం ది. సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి, తహసీల్దార్ సాంబశివప్రసాద్, ఎంపీడీఓ కృష్ణమోహన్‌లు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.



చింతపల్లిలంకలో బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ, జేసీ ఎస్.నూపూర్ అజయ్

కొనసాగుతున్న సహాయక చర్యలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా జాయింట్ కలె క్టర్ ఎస్.నూపూర్ అజయ్, ఎమ్మెల్యే పొన్నాడ వెం కట సతీష్‌కుమార్‌లు పర్యటించి బాధితులను పరా మర్శించారు. అన్నంపల్లి శివారు చింతపల్లిలంకలో వరద బాధిత కుటుంబాలకు 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి ద్దరూ మాట్లాడుతూ వరద ముంపు తగ్గిన వెంటనే నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి బాధితులకు నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారి వెంట నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, గ్రామ సర్పంచ్ మట్టపర్తి సత్యనారాయణ, పెన్మత్స చిట్టిరాజు, కోలాబాబ్జి, పాము చిట్టిబాబు, పెసంగి నూకరాజు తదితరులున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి దుర్గారావు దొర వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి శిబిరాల ద్వారా అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించారు.



బోడసకుర్రులో ముంపునకు గురైన నారుమడిని పరిశీలిస్తున్న బోసుబాబు

ముంపులోని నారుమళ్ల పరిశీలన

అల్లవరం మండలంలోని బోడసకుర్రు పంచాయతీ పరిధిలో వరద ముంపునకు గురై పాడైన నార మళ్లని జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు నీరు దిగిన వెంటనే కుళ్లు తెగులు నివారణకు ఏక్సా కోనజోల్ మందుని పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కుమ్మరి కాలువ డ్రెయిన్‌కు స్లూయి జ్‌కు గేట్లు లేకపోవడంతో వరదలొచ్చిన ప్రతిసారి నీరు ఎదురెక్కి పంట పొలాలు ముంపు బారిన పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. హెడ్‌వర్క్స్, డ్రెయిన్ డీఈ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జేడీ తెలి పారు. ఆయ న వెంట వ్యవసాయ సహాయ సంచా లకులు రాజశేఖర్, ఏఓ ఎస్‌వీవీ సత్యనారాయణ, పవన్‌కుమార్, వ్యవసాయ సహా యకులు బాలకృ ష్ణ, దుర్గారావు, రైతులు దొమ్మేటి బావన్న, శ్రీను తదితరులున్నారు.



లంకాఫ్ ఠానేల్లంకలో వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ దుర్గారావు దొర

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

కాట్రేనికోన: మండలంలోని నడవపల్లి, పల్లంకుర్రు రేవు ప్రాంతాల్లో వరద బాధితులకు ప్రభుత్వం సమ కూర్చిన నిత్యావసర సరుకులను ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెం కట సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరద బాధితు లకు కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని అందజేశారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

ఐ.పోలవరం: గోదావరి వరద బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుం టామని జాయింట్ కలెక్టర్ ఎస్.నూపూర్ అజయ్ కుమార్, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమా ర్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని కేశనకుర్రు పంచాయతీ పరిధి పోగాకులంక, జాం బవానిపేట, ఫిషర్‌మెన్ ఏరియాల్లో వారిద్దరూ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహార పొట్లాలు, తాగు నీరు అందిస్తున్నామన్నారు. మరో రెండు రోజుల్లో బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, కంది పప్పు, ఆయిల్ ప్యాకెట్ ఇస్తామని చెప్పారు. అనంతరం బాధితులకు 25 కేజీల బియ్యం పం పిణీ చేశారు. వారి వెంట ఎంపీపీ మోర్తరాణి మిరియం జ్యోతి, వైఎస్ ఎంపీపీ పి.బాబ్జిరాజు, సర్పంచ్ బీర సత్యకుమారి, మండల పార్టీ కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, ఎంపీటీసీ చెల్లి రమాదేవి, ఇందుకూరి రంగరాజు తదితరు లున్నారు.



వరద బాధితులకు బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ, జేసీ ఎస్.నూపూర్ అజయ్ తదితరులు

సంక్షేమ పథకాలు ప్రారంభం

యానాం: పుదుచ్చేరివ్యాప్తంగా శిశుసంరక్షణలో భాగంగా గర్ల్‌చైల్డ్‌కు నెలకు రూ.1,000, గ్యాస్ సిలెం డర్ సబ్సిడీ, ప్రమాద బీమాకు సంబంధించిన పథ కాలను సీఎం రంగసామి, ఎల్జీ తమిళిసై సౌందరా జన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భం గా సీఎం రంగసామి మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమ పథకం ద్వారా 21 నుంచి 55 ఏళ్ల వయ సున్న పేద మహిళలకు నెలకు రూ.1,000 ఇచ్చే పథకం ఏడాదికి రూ.84 కోట్ల ఖర్చుతో మొదటి విడతలో 13,339 మంది లబ్ధిదారులకు అమలుచే స్తున్నామన్నారు. ఎల్‌పీజీ సిలెండర్‌లకు పసుపు కార్డుకు రూ.150, ఎరుపుకార్డుకు రూ.300 ఏడాదికి 12 సిలెండర్‌లకు సబ్సిడీ ఇస్తున్నామన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్ల పుడితే 21 ఏళ్ల తరువాత తీసుకునేలా వారికి రూ.50 వేలును లబ్ధిదారుని ఖాతాలో వేస్తున్నామన్నారు.

ప్రైవేట్ స్కూల్స్‌లోనూ నో బ్యాగ్‌డే

యానాం: పుదుచ్చేరివ్యాప్తంగా నెలలో చివరి పని దినం రోజున అమలుచేస్తున్న నో బ్యాగ్ డేను ప్రైవేట్ స్కూల్స్ సైతం పాటించాలని ఎల్జీ తమిళిసై సౌందరాజన్ మంగళవారం పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థులు ప్రతి నెలా చివరి రోజు క్రీడలు, ఆర్ట్స్, క్విజ్, డిబేట్ తదితర వినూత్న కార్యక్రమాల్లో పాల్గొ నేందుకు అవకాశం లభిస్తుందని చెప్పారు.

ఆర్టీసీ బస్సు ప్రారంభం



సాకుర్రులో ఆర్టీసీ బస్సును ప్రారంభించిన మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: అమలాపురం ఆర్టీసీ డిపో నుంచి ఇందుపల్లి, సాకుర్రు మీదుగా రావులపాలే నికి వెళ్లే నూతన పల్లె వెలుగు బస్సును ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌తో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మం త్రి పినిపే విశ్వరూప్ మంగళవారం సాకుర్రులో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుడు పూడి భాగ్యలక్ష్మి, ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలా మణి, సర్పంచ్ గుత్తుల చిరంజీవి, బొంతు గోవిం దుశెట్టి తదితరులు పాల్గొన్నారు. గున్నేపల్లి అగ్రహా రంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేం ద్రాన్ని మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌లు మంగళవారం ప్రారంభించారు.

ఉపాధి పనులపై గ్రామ సభ

ఉప్పలగుప్తం: మండలంలో జరుగుతున్న మహా త్మాగాంధీ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీల్లో భాగంగా ఎస్.కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ కుంచే చిట్టికుమారి అధ్యక్షతను మంగ ళవారం గ్రామసభ నిర్వహించారు. 2022–2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులను సామాజిక తనిఖీ చేసి అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నడింపల్లి వెం కట సుబ్బరాజు, కుంచే చిన్ని, అంగాని సాంబశి వరావు, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి దాసరి కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల పర్యటన

అమలాపురం రూరల్: మండలంలోని పేరూ రులో ముంపునకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలిం చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి అరుణ, ఎంపీటీసీ చొల్లంగి సుబ్బరామ్ తదిత రులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు సాత్విక్



సాత్విక్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రామారావు తదితరులు

అమలాపురం రూరల్: జాతీయ స్థాయి చెస్ పోటీ లకు భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాల విద్యా ర్థి ద్రాక్షారపు సాత్విక్ ఎంపికయ్యాడు. విజయనగ రంలో గత నెల 27 నుంచి 30 వరకూ జరిగిన రాష్ట్ర ఓపెన్ టీమ్ ఫైడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపి కయ్యాడని కళాశాల పీడీ తెలిపారు. సాత్విక్ 2024 ఫిబ్రవరి నెలలో మహారాష్ట్ర, పంజాబ్‌ల్లో జరగ నున్న జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. సాత్విక్‌ని విద్యాసం స్థల చైర్మన్ బోనం కృష్ణసతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు అభినందించారు.

రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటుపై ఫిర్యాదు

యానాం: పట్టణ పరిధిలోని నల్లచెరువు ఎదురుగా ఉన్న భవనంలో తిరుమల రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేస్తూ బోర్డు పెట్టడంతో మంగళవారం పలువురు స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐ షణ్ముగం, ఎస్ఐ శేరునూకరాజు, మున్సిపల్ సూపరింటెండెంట్ రామకృష్ణ తదితరులు మంగళవారం రాత్రి ఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత వ్యక్తులతో చర్చించి పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా రిక్రియేషన్ క్లబ్‌లు పెట్టి వాటిలో పేకాట క్లబ్‌లు నిర్వహిస్తున్నట్లుగా తమకు అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తక్షణం రిక్రి యేషన్ క్లబ్ బోర్డును తొలగించాలని ఆదేశించారు.